ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ  వార్తా విభాగం

ప్రాంతీయవార్తలు

తేది. 27.04.2024.                                        సమయం.18.10 గంటలు

1   బిజేపి ని ఓడించే లక్ష్యంతో రాష్ట్రంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వనున్నట్టు సీపీఎం ప్రకటించింది.

2.   ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దశలవారీగా ప్రజలను మోసం చ్ఛేస్తున్నారని BRS Working President Taraka Rama Rao ఆరోపించారు.

3.   రాష్ట్రంలోని 17 లోకసభ నియోజకవర్గాల్లో దాదాపు 400 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో 38 Nominationలను ఆమోదించారు.

4.   చేనేత కార్మికులకు  కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఏఐసీసీ ఇంచార్జ్  దీపాదాస్  మున్సి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి  పొన్నం ప్రభాకర్ లు హామీ ఇచ్చారు.

**CONGRESS:** రాష్ట్రంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వనున్నట్టు సీపీఎం ప్రకటించింది. ఆ పార్టీ నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, వీరయ్య  తదితరులు కాంగ్రెస రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఈ రోజు ఆయన నివాసంలో సమావేశం అయ్యారు. రేవంత్ రెడ్డి తో చర్చల తర్వాత బీజేపీ ని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీకి సీపీఎం సంపూర్ణ మద్దతు ఇవ్వనున్నట్టు తెలిపింది. కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా సిపిఎం ఎదుట కొన్ని ప్రతిపాదనలు ఉంచినట్లు తెలుస్తోంది. సీపీఎం పార్టీ రాష్ట్రంలో ఒకటి రెండు స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. ఈ చర్చల అనంతరం భువనగిరి పార్లమెంట్ తోపాటు ఇతర స్థానాల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు

సీపీఎం పార్టీ నిర్ణయించుకున్నది. ఒకటి రెండు విషయాలలో సందిగ్ధత ఉన్నప్పటికీ పార్టీ అధిష్ఠానంతో చర్చించి ఏకాభిప్రాయానికి రానున్నట్టు తెలిపింది

**KTR:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దశలవారీగా ప్రజలను మోసం చేస్తున్నారని BRS Working President Taraka Rama Rao ఆరోపించారు. శాసనసభ ఎన్నికల సమయంలో మొదటి భాగం మోసం పూర్తి చేశారనీ, ఇప్పుడు లోక్ సభ ఎనికల సమయంలో రెండో భాగం మోసానికి సిద్ధం అవుతున్నారని  ప్రజలందరికీ కాంగ్రెస్ చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని అర్థమైందనీ, మళ్లీ మోసపోకుండా జాగ్రత్త పడాలనీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు అన్నారు. ఈరోజు తెలంగాణ భవన్ లో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన,  దేవుళ్ళ సాక్షిగా ఒట్లు పెట్టి ప్రజలను మోసం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారనీ, ఆగస్ట్ 15న రుణమాఫీ అని మరోసారి రైతులను మోసం చేసే పని పెట్టుకున్నారనీ అన్నారు. వంద రోజుల్లో చేస్తా అన్న పనిని కనీసం 250 రోజుల్లో అయినా తర్వాత కూడా పూర్తి చేయలేదనీ, అందుకే తమ పార్టీ నాయకుడు హరీష్ రావు ఆయనను సవాల్ చేశారనీ తారకరామారావు అన్నారు.

**REJECTIONS:** రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 268 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు నిన్న రాత్రి వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 1060 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వివిధ కారణాలతో పెద్ద సంఖ్యలో నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.

HYDERABAD NOMINATIONS: హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గంలో మొత్తం 38 నామినేషన్లు దాక లెక్కగా 19 నామినేషన్లను తిరస్కరించారు 57 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు అయితే ఎంఐఎం కి చెందిన అక్బరుద్దీన్ ఓవైసీ తో సహా 19 నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించారు సికింద్రాబాద్ నియోజకవర్గంలో 11 నామినేషన్ తిరస్కరించారు 57 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు 46 నామినేషన్లు చెల్లుబాటు అవుతాయని ఎన్నికల కమిషన్ తెలిపింది.

POLING TIME:  రాష్ట్రంలో తీవ్రమైన వేసవి వేడి నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ పోలింగ్ వేళ్ళలను ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు పెంచాలని 17 పార్లమెంటరీ

నియోజకవర్గాల్లోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రజలు సౌకర్యవంతంగా ఓటు వేయగలుగుతారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమీషన్ ను కోరింది రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఎన్నికల కమిషన్ కు ఈ మేరకు ఒక లేఖ రాస్తూ, ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ ప్రకారం పోలింగ్ గంటలు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకే కొనసాగుతాయని సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ వేళలు నిర్దేశించాలని చెప్పారు.

**BREAK**

BRS: భారత రాష్ట్ర సమితి పార్టీ ఈరోజు 23వ స్థాపక దినోత్సవ జరుపుకుంది ప్రజల కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తామని టిఆర్ఎస్ చెప్పింది తెలంగాణలో అధికారం కోల్పోయిన తర్వాత జరుపుకుంటున్నాము భాగంగా పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లికి ఆయన చేసిన సందర్భంగా నివాళి అర్పించి పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర రావు తెలంగాణ ఉద్యమం అనేక రాష్ట్రాలకు ప్రజాస్వామ్య ఉద్యమాలకు చెప్పారు.

Ponnam: చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్సి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాను స్వయంగా స్థానిక నాయకులతో కలిసి నేతన్నలతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను ముఖ్యమంత్రి తో పాటు , ఆర్థిక శాఖ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినమన్నారు. మొదటి దశలో 50 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు చెల్లించామని, త్వరలో మరో 50 కోట్ల బకాయిలు చెల్లిస్తామన్నారు. సిరిసిల్ల నేతన్నలతో పాటు రాష్ట్రంలో ఉన్న నేతన్నలకు ప్రభుత్వం బలహీన వర్గాలకు సంబంధించి ముఖ్యంగా నేతన్న లకు సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకుంటుందన్నారు

KISHAN REDDY: ఎంపీగా సికింద్రాబాద్ ప్రజల గౌరవాన్ని తాను కాపాడానని, మరోసారి అందుకే పోటీ చేస్తున్నాను అని తెలంగాణ బిజేపి అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. తాను అనేక అభివృద్ధి పనులను చేపట్టానని, పేద ప్రజల సంక్షేమం కోసం పని చేశానని అంబర్పేట్ నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా కిషన్ రెడ్డి చెప్పారు. మోదీ పదేళ్ల పాలన ఎలా కొనసాగిందో తెలిసిందేనని, భద్రత, విదేశీ విధానం, ఆర్థిక విధానంలో, సంక్షేమ రంగాల్లో సమర్థ పాలన

కొనసాగిందనీ, ఉగ్రవాద దాడుల భయంతో వణికిన దేశంలో ఈనాడు పరిస్తితి ఎంతో ప్రశాంతంగా ఉందనీ ఆయన చెప్పారు.

DK ARUNA: కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని... అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని.. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు  మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి డీకే అరుణ విమర్శించారు....షాద్నగర్ పరిధిలోని జిల్లేడు చౌదరిగూడెం మండలం పెద్ద ఎలకిచర్ల, పద్మారాం, చౌదరిగూడెం మండల కేంద్రంలో డీకే అరుణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిజెపికి రోజురోజుకీ ఆదరణ పెరుగుతోందని పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

MANIFESTO: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెండుపేల 24 ఎన్నికల ప్రణాళికను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు గుంటూరులోని తాడేపల్లిలో పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. తొమ్మిది వాగ్దానాలతో కూడిన ఎన్నికల ప్రణాళికలో ప్రజల సంక్షేమ మీకు ఈ ఉద్దేశించిన అన్ని పథకాలను కొనసాగిస్తామని చెప్పారు.

MOU: విలువైన పత్రాలు చిత్రలేఖనం మొదలైన వాటి పరిరక్షణకు సంబంధించి నూర్ అంతర్జాతీయ మైక్రో ఫిలిం సెంటర్తో రాష్ట్ర వారసత్వ విభాగం ఒక ఒప్పందంపై సంతకం చేసింది నూతన సహజ మూలికల సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రాచీన పత్రాలను పరిరక్షించడంలో ఈ సంస్థకు నైపుణ్యం ఉందని తెలుస్తోంది. ఈ కొత్త పరిజ్ఞానంతో పత్రాలను పరిరక్షించడం వల్ల 100 సంవత్సరాలకు పైగా అవి సురక్షితంగా ఉంటాయని తెలుస్తోంది. ప్రస్తుతం సంతకాలు చేసిన అవగాహన పత్రం ప్రకారం రాష్ట్ర వారసత్వ పరిరక్షణ విభాగం నూర్ ఇంటర్నేషనల్ మైక్రో ఫిలిం సెంటర్తో కలిసి రాష్ట్ర మ్యూజియంలో ఉన్న ప్రాచీన తాళపత్ర గ్రంధాలు ఇతర పత్రాలు చిత్రలేఖనాలు దస్తావేజులను మరమ్మత్తు డీజీటీకరణ మొదలైనవి చేస్తుంది.